క్లుప్తంగా

పాఠశాలల అభివృద్ధికి ప్రాధాన్యం



మాట్లాడుతున్న ఎంపీపీ అనూషదేవి

చింతపల్లిరూరల్: మండలంలోని గొందిపాకలు పంచాయతీ బద్దిమెట్ట ప్రాథమిక పాఠశాలను ఎంపీడీవో ఆశాజ్యోతితో కలిసి సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీపీ అనూషాదేవి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యమిస్తోందన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యను బోధించాలన్నారు. అనంతరం పాఠశాలలో మెనూను పరిశీలించారు. ఎంపీడీవో ఆశాజ్యోతి మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కోరారు. విద్యార్థుల విద్యా సామర్థ్యాన్ని పరిశీలించి వారు సంతృప్తి వ్యక్తం చేశారు.

బోరు పనులకు శంకుస్థాపన



బోరు పనులకు శంకుస్థాపన చేస్తున్న జెడ్పీటీసీ మత్స్యలింగం, నేతలు

హుకుంపేట: మండలంలోని గత్తుం పంచాయతీ సెల్తాంగొంది గ్రామంలో జెడ్పీటీసీ సభ్యుడు రేగం మత్స్యలింగం సోమవారం పర్యటించారు. గ్రామంలో జెడ్పీ నిధులు రూ.1.20లక్షలతో నిర్మించనున్న బోరు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. జెడ్పీ నిధులతో డ్రైనేజీ, బోరు పనులు చేపడుతున్నట్టు తెలిపారు. సర్పంచ్ పోతురాజు, ఎంపీటీసీ సభ్యురాలు కొండమ్మ, నాయకుడు కామారాజు తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ



తనిఖీలు చేస్తున్న ఎస్‌ఐ సంతోష్ కుమార్

వై.రామవరం: మండల కేంద్రంలో ఎస్‌ఐ సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో సోమవారం వాహన తనిఖీలు నిర్వహించారు. వాహనాలను రవాణా చేస్తున్న సామగ్రిని పరిశీలించారు. వాహన రికార్డులు తనిఖీ చేశారు డ్రైవింగ్ లైసెన్సులు, వాహన రికార్డులు సక్రమంగా లేని వారిపై కేసులు నమోదు చేశారు. అడిషనల్ ఎస్‌ఐ కె.రాంబాబు, సిబ్బంది, ఏపీఎస్‌పీ పోలీసులు పాల్గొన్నారు.

పథకాలపై అవగాహన



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

వీఆర్ పురం: రేఖపల్లిలో సోమవారం వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పాడియం గోపాల్ ఆధ్వర్యంలో పార్టీ నాయకుల సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ శ్రేణులు గ్రామాల్లో పర్యటించి, సంక్షేమ పథకాలపై విస్తృతంగా అవగాహన కల్పించి, అందేలా పథకాలు అందేలా చూడాలన్నారు. కూనవరంలో ఆదివారం ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబుల ఆధ్వర్యంలో జరిగిన పార్టీ సభకు అధిక సంఖ్యలో ప్రజలు తరలివచ్చి విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయం తథ్యమన్నారు. నాయకులు ముత్యాల శ్రీనివాస్, మాచర్ల గంగులు, సచివాలయ కన్వీనర్ల మండల ఇన్‌చార్జి బొడ్డు సత్యనారాయణ, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు చిక్కాల బాలు తదితరులు పాల్గొన్నారు.

కలుషిత నీటితో ఇక్కట్లు

చింతపల్లిరూరల్: అన్నవరం గ్రామానికి చెందిన బాలరాజు, శివప్రసాద్ ఇంటి వద్ద స్థానికులు వినియోగిస్తున్న బావిలో నీరు కలుషితమవడంతో ఆందోళన చెందుతున్నారు. ఇక్కడ సమీపంలో ఓ హోటల్‌కు చెందిన వ్యర్థ నీటిని నిల్వ చేసేందుకు తీసిన గోతి నుంచి బావిలోకి నీరు చేరడంతో కలుషితమైందని స్థానికులు చెబుతున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి హోటల్ నిర్వాహకులకు నోటీసు ఇచ్చినా మార్పులేదని ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

మా దారి.. రహదారి

- పొలాలు, రోడ్లపై తిష్టవేస్తున్న పశువులు
- వాహనచోదకులు, రైతులకు ఇబ్బందులు



మంప రోడ్డుపై పశువులు



రాజవొమ్మంగిలో రోడ్డుపై పశువులు

కొయ్యూరు/రాజవొమ్మంగి: మన్యంలో ఏ ప్రధానరహదారిపై చూసినా దండు దండులుగా పశువులు దర్శనమిస్తున్నాయి. యజమానులు పశువులను కాయడం లేదు. ఫలితంగా పొలాలు, రహదారులపై పశువులు నిత్యం సంచరిస్తున్నాయి. దీంతో రైతులు, వాహనచోదకులు నానా అవస్థలు పడుతున్నారు. వేసవి, పంటలు లేని కాలం కావడంతో యజమానులు పశువులను విచ్చలవిడిగా ఆరుబయట వదిలేస్తున్నారు. ఏడాది పొడవునా పశువులను పాకల్లో కట్టి పోషించే యజమానులు వేసవిలో మాత్రం పట్టించుకోకపోవడం అనేక ఇబ్బందులు పడాల్సి వస్తోందని స్థానికులు, రైతులు వాపోతున్నారు. ఏళ్ల తరబడి సాంప్రదాయం పేరిట పశువులను వదిలిపెడుతున్నారని చెబుతున్నారు. రబీ సాగుకు నీరు అందుబాటులో ఉన్నా పశువుల బెడదతో పంటలు వేసేందుకు రైతులు భయపడుతున్నారు. పొలాల్లో పశువులు చొరబడి నాశనం చేస్తుండడంతో ఆందోళన చెందుతున్నారు. రాత్రిళ్లు కూడా పొలాలకు వెళ్లి పంటను కాపాడుకోవాల్సి వస్తోందని చెబుతున్నారు. పంటలను పశువుల నుంచి కాపాడేందుకు వీలుగా కంచె నిర్మించాల్సి ఉంటుంది. అయితే అదనపు ఆర్థిక భారం కావడంతో కంచె ఏర్పాటు చేయడం లేదని రైతులు చెబుతున్నారు. పైరును కాపాడుకునే పరిస్థితి లేక పలువురు రైతులు పంటలు వేయడం లేదు. తాజాగా రైతులు ఆకుమడులు వేస్తున్నారు. పొలాలను కాపాడుకునేందుకు వెదురు, బడితెలు దొరకడం లేదు. దీంతో కొంత మంది రైతులు ఈ బాధలు పడలేక నేరుగా దమ్ము చేసి విత్తనాలు చల్లుతున్నారు.

ట్రాఫిక్ సమస్యలు

యజమానులు పశువులను విచ్చలవిడిగా వదిలేస్తున్నారు. దీంతో రహదారులపై పశువులు తిష్ట వేస్తుండడంతో వాహనచోదకులు నానా అవస్థలు పడుతున్నారు. పశువులు పక్కకు జరగక వాటిని తప్పించే క్రమంలో వాహనచోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. రహదారులపై పశువుల వల్ల నిత్యం ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. గంటల కొద్దీ వాహనాల రాకపోకలు నిలిచిపోతున్నాయి. రాజవొమ్మంగి మండలంలోని రాజవొమ్మంగి, శరభవరం, సూరంపాలెం, జడంగి, చెరకుంపాలెం గ్రామాల్లో ఈ సమస్య తరచు వాహనచోదకులను ఎదురౌతోంది. మైదాన ప్రాంతాల్లో మాదిరిగా మన్యంలో పశువులను ఏడాది పొడవునా కాసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. గ్రామ పంచాయతీలు కల్పించుకొని ఈ సమస్యకు పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు. పశువులను విచ్చలవిడిగా వదిలి పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, పశువులను నిర్లక్ష్యం వదిలిపెడుతున్న యజమానులపై అపరాధ రుసుం వసూలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

పశువ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



వేసవిలో పశుసంపదను నిర్లక్ష్యం చేయడం సర్వసాధారణమైంది. పశు సంపదను కంటికి రెప్పలా కాపాడుకోకపోతే రైతుకు నష్టం తప్పదు. మన్యంలో రైతాంగాన్ని అన్ని విధాలుగా పశు సంతతి ఆదుకుంటుంది.పశువ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి. అనారోగ్యానికి గురైతే సిబ్బందికి సమాచారం ఇవ్వాలి. పాడి పశువులను కొట్టాల్లోనే ఉంచి పోషించాలి. ఎండలో వదిలేస్తే అవి కోలుకోలేనంతగా నీరసించిపోతాయి. తరచు వాటికి తాగునీటిని అందుబాటులో ఉంచాలి, క్రమం తప్పకుండా దాణా ఇవ్వాలి. వేడిగాలులు తగలకుండా పశువుల పాకల చుట్టూ తెరలి ఏర్పాటు చేయాలి. రోజులో ఒకసారైనా పశువులను చల్లని నీటితో కడగాలి.

– సీహెచ్.గణేష్, పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్, రంపచోడవరం

రోడ్డు నిర్మాణానికి ప్రత్యేక చర్యలు

అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ



డుంబ్రిగుడలో నాయకులతో కలిసి పర్యటిస్తున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

డుంబ్రిగుడ: మండల కేంద్రంలో అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ సోమవారం పర్యటించారు. డుంబ్రిగుడ గ్రామంలో సీసీ రోడ్డు సమస్యను స్థానికులు ఎమ్మెల్యేకు విన్నవించారు. దీనిపై ఆయన స్పందించి గ్రామంలో సీసీ రోడ్డు, రచ్చబండ నిర్మాణానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన తుడుము సత్యం(55) మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. సర్పంచ్ వెంకటరావు, నాయకులు శ్రీరాములు, సింహాచలం, కృష్ణారావు, మండల కన్వీనర్ గణపతి, చిన్నబీ తదితరులు ఉన్నారు.

ఉపాధి పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో ఉమామహేశ్వరరావు

గూడెంకొత్తవీధి: మండలంలోని వంచుల పంచాయతీ కోడిసింగి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీవో ఉమామహేశ్వరరావు సోమవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ గ్రామంలో రూ.25లక్షల వ్యయంతో పనులు చేపడుతున్నామన్నారు. ఆదర్శ గ్రామ యోజన పథకం కింద కోడిసింగి గ్రామానికి అరకు ఎంపీ గొడ్డేటి మాధవి ఈ నిధులు కేటాయించినట్టు చెప్పారు. ప్రస్తుతం ఈ పనులు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. గ్రామంలో ఫీల్డ్ ఛానల్, ల్యాండ్ లైనింగ్ పనులను చేస్తామన్నారు. ఏపీవో రామ్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కొమరవరంలో అగ్ని ప్రమాదం



అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి సాయమందిస్తున్న ఎంపీపీ కృష్ణారెడ్డి తదితరులు

గంగవరం: మర్రిపాలెం పంచాయతీ కొరమవరం గ్రామంలో ఆదివారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో పాయం బాపన్నదొరకు చెందిన తాటాకిల్లు దగ్ధమై సుమారు లక్ష రూపాయల వరకు ఆస్తి నష్టం సంభవించినట్టు తహసీల్దార్ శ్రీమన్నారాయణ తెలిపారు. సమాచారం తెలుసుకున్న వీఆర్వో వెంకటేశ్వరరావు సిబ్బంది అప్రమత్తం చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వ పరంగా అందించాల్సిన సాయం అందిస్తామని తహసీల్దార్ శ్రీమన్నారాయణ తెలి పారు. ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, మర్రిపాలెం సర్పంచ్ మడకం వెంకటేశ్వరరావు, వీఆర్వో వెంకటేశ్వర్లు అగ్నిబాధిత కుటుంబాన్ని పరామర్శించి, 25కిలోల బియ్యం, నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు.

తాగునీటి సమస్య పరిష్కారం



తాగునీటి పథకాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ శెట్టి నీలవేణి తదితరులు



నర్సిపుట్టులో తాగునీటి మోటార్ పనులను పరిశీలిస్తున్న సర్పంచ్ రమేష్

అనంతగిరి: మండలంలోని కాశీపట్నం పంచాయతీ కేంద్రం ఎస్సీ కాలనీలో సోలార్ తాగునీటి పథకాన్ని ఎంపీపీ శెట్టి నీలవేణి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ శెట్టి నీలవేణి మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా స్థానికులు తాగునీటి సమస్యను ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ తెలియజేశారన్నారు.

దీంతో తాగునీటి సమస్యను పరిష్కరించేలా మండల పరిషత్ నిధులు రూ.7.5లక్షలతో తాగునీటి పథకాన్ని మంజూరుచేశామన్నారు. గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారమైనట్టు చెప్పారు.ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, ఎంపీపీ శెట్టి నీలవేణి చొరవతో సమస్య పరిష్కారమవడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. సర్పంచ్ జనపరెడ్డి లక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు తౌటినాయుడు, అశోక్, కో–ఆప్షన్ సభ్యుడు మదీనా, ఉప సర్పంచ్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: మండలంలోని సుజనకోట పంచాయతీ నర్సిపుట్టు గ్రామంలో జల్‌జీవన్ మిషన్ నిధులతో నీటి సమస్య పరిష్కారమైంది. సర్పంచ్ వెంగడ రమేష్ ఆధ్వర్యంలో నర్సిపుట్టు గ్రామంలో జేజేఎం ప్రాజెక్టు ద్వారా తాగునీటి మోటార్‌ను ఏర్పాటుచేశారు. అనంతరం గ్రామంలోకి పైపు లైన్ ద్వారా నీటిని సరఫరా చేశారు.సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ జల్ జీవన్ మిషన్ ద్వారా గ్రామాల్లో నీటి సమస్యలు పరిష్కారమవుతున్నాయని,ప్రభుత్వం గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా ప్రత్యేక దృష్టి పెడుతుందన్నారు.

సీపీఎం నాయకుల వినతి

అరకులోయ రూరల్: మండలంలోని 14 పంచాయతీల పరిధిలో ప్రభుత్వం పట్టాలు అందించిన లబ్ధిదారులకు గృహాల కోసం సీపీఎం నాయకులు రామన్న, బుజ్జిబాబు తదితరులు తహసీల్దార్ వేణుగోపాల్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు.

సమస్యలు పరిష్కరించాలి

చింతూరు: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం ఐటీడీఏ ఎదుటనిరాహార దీక్ష చేపట్టారు. కనీస వేతనం అమలు చేయాలన్నారు. ఎంపీపీ లక్ష్మి, నాయకులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే జగనన్న లక్ష్యం



గిరిజనులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందజేస్తున్న పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్ల భాగ్యలక్ష్మి



పట్టంలో గిరిజనులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, చిత్రంలో జెడ్పీటీసీ మత్స్యలింగం, నేతలు

కొయ్యూరు: ప్రజలందరికీ సంక్షేమమే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అహర్నిశలు శ్రమిస్తున్నారని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. మండలంలోని బూదరాళ్ల పంచాయతీ బి.కొత్తూరు, బూదరాళ్ల గ్రామాల్లో సోమవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల్లో 135 గడపలను ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి సందర్శించారు. గ్రామస్తులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలును అడిగి తెలుసుకున్నారు. సకాలంలో, సక్రమంగా పథకాలన్నీ అందుతున్నాయని గ్రామస్తులు ఎమ్మెల్యే వద్ద ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అమలుచేసిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకొని, పరిష్కరిస్తున్నామన్నారు. ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మేలును తెలియజేస్తున్నామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఎంపీపీ బడుగు రమేష్‌బాబు, వైస్ ఎంపీపీలు అప్పన వెంకటమణ, అంబటి నూకాలు, సర్పంచ్ సాగిన ముత్యాలమ్మ, సోమన్నదొర, ఏఎంసీ చైర్‌పర్సన్ రాజులమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు జల్లి బాబులు, ఎంపీటీసీ సభ్యులు బి.అప్పారావు, కె.మల్లికార్జున్, కుమారి, కన్వీనర్లు బండి సుధాకర్, జల్లి రవి, తిరుపతి, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి సువర్ణ సూరిబాబు, ఏఎంసీ డైరెక్టర్ అచ్యుత్, నాయకులు సత్యనారాయణ, శేఖర్, పెద్దబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలోనే గ్రామాల అభివృద్ధి

హుకుంపేట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలోనే గిరిజన గ్రామాలు అభివృద్ధి చెందాయని అరుకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. గడప మండలంలోని మారుమూల పట్టం పంచాయతీ కేంద్రంతో పాటు డాబవలస గ్రామల్లో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా ఆయా గ్రామాల్లో 122 గడపలను ఎమ్మెల్యే పాల్గుణ సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలన అందిస్తూ, అనేక సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నారన్నారు. ప్రభుత్వం ఏజెన్సీ గ్రామాల్లో శరవేగంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందన్నారు. కష్టకాలంలో కూడా గిరిజనులకు ఎలాంటి సమస్యలు లేకుండా సంక్షేమ పథకాలు అందిస్తూ కాపాడిన ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం అన్నారు. శివారు గ్రామాల్లో సైతం అభివృద్ధితో దూసుకుపోతున్నాయన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు రేగం మత్స్యలింగం, జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షుడు ఒంటుబు శామ్యూల్, జేసీఎస్ మండల ఇన్‌చార్జి కె.రామకృష్ణ, సర్పంచ్‌లు కె.కృష్ణ, సాంబ, మోహన్‌దాస్, సింహాచలం, ఎంపీటీసీ సభ్యుడు హరి, నాయకులు భూషణ్, సింహాచలం, చిన్నబ్బి, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో సమస్యలకు చెక్



గంగవరంలో ధ్రువపత్రాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ బేబిరత్నం తదితరులు



ఇందుకూరుపేటలో ధ్రువపత్రాలు పొందిన వారితో ఎంపీపీ కుంజం మురళి తదితరులు

కొయ్యూరు: జిల్లా వ్యాప్తంగా జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. గ్రామాల్లో నిర్వహిస్తున్న సభల్లో వివిధ ధ్రువపత్రాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు సర్టిఫికెట్లను అందజేస్తున్నారు. ఏళ్ల తరబడి పరిష్కారానికి నోచుకోని సమస్యలు, నెలల తరబడి మంజూరు కాని ధ్రువీకరణ పత్రాలు మంజూరవుతుండడంతో గిరిజనులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా సోమవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం పేదలకు రక్ష వంటిందన్నారు. ప్రజా సమస్యలన్నీ పరిష్కారమవుతున్నాయన్నారు. కొయ్యూరు మండలం మంప సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ బడుగు రమేష్‌బాబు, ఏఎంసీ చైర్‌పర్సన్ రాజులమ్మ, వైస్ ఎంపీపీ నూకాలమ్మ, సర్పంచ్ త్రినాథ్‌పడాల్, ఉప సర్పంచ్ గాంధీ, సచివాలయ కన్వీనర్ పోలోజ్ గాంధీ, తహసీల్దార్ తిరుమలరావు పాల్గొన్నారు. పలువురికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.

చింతపల్లిరూరల్: మండలంలోని పెదబరడ, గొందిపాకలులో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ కోరాబూ అనూషదేవి, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, ఎంపీడీవో ఆశాజ్యోతి, మండల పార్టీ అధ్యక్షుడు మోరి రవి, సర్పంచ్‌లు వరలక్ష్మి, గోపాల్, ఎంపీటీసీ సభ్యుడు మోహనరావు తదితరులు పాల్గొన్నారు. పలువురికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.

గూడెంకొత్తవీధి: మండలంలోని రింతాడ–1 సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ బోయిన కుమారి, జెడ్పీటీసీ శివరత్నం, జిల్లా ఎస్టీ కమిషన్ సభ్యుడు బొబ్బిలి లక్ష్మణ్, సర్పంచ్ లక్ష్మి, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. 230 మందికి ధ్రువపత్రాలు అందజేశారు.

దేవీపట్నం: ఇందుకూరుపేటలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ కుంజం మురళీ, సర్పంచ్ కారం కృష్ణబాబు, నాయకులు బాబ్జీ, సత్యనారాయణ, మురళీకృష్ణ, తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

గంగవరం: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ డెవలప్‌మెంట్ అధికారి కోటేశ్వరరావు, ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు బేబిరత్నం, తహసీల్దార్ శ్రీమన్నారాయణ, ఎంపీడీవో శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ కుంజం గంగాదేవి, సర్పంచ్‌లు కలుముల అక్కమ్మ, పాయం రాజమ్మ, ఉసర్పంచ్‌లు పరదా వెంకటేశ్వరరావు, చెడెం వెంకటేశ్వరరావు, ఈఓపీఆర్డీ నరసింగరావు, నాయకురాలు కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు. 220మందికి వివిధ పత్రాలను పంప్రిణీ చేశారు.

అడ్డతీగల: ధాన్యంపాలెంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో కె.బాపన్నదొర, ఎంపీటీసీ సభ్యురాలు కురసం అమ్మాజీ, సర్పంచ్ ఈకా అచ్చియ్యమ్మ తదితరులు పాల్గొన్నారు. 1204 ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేశారు.

వై.రామవరం: చవిటి దిబ్బలులో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ బచ్చలి చిన్నమ్ములు, తహసీల్దార్ శ్రీనివాసరావు, డీటీ సుధాకరరావు, నాయకుడు రమేష్, సచివాలయ కార్యదర్శి ఎస్‌కె రిజియ, వీఆర్‌వోలు కృష్ణంరాజు, రాజు, ధనలక్ష్మి, వీఆర్‌ఏ చిన్నబ్బులు తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ పురం: పెదమట్టపల్లిలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ వెట్టి లక్ష్మి , ఎంపీటీసీ సభ్యుడు పూనెం ప్రదీప్, తహసీల్దార్ శ్రీధర్, ఎంపీడీవో రత్నకుమారి, ఇన్‌చార్జి సెక్రటరీ బాలమంజిరి, సచివాలయ కన్వీనర్ల మండల ఇన్‌చార్జి సత్యనారాయణ, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు శ్రీనివాస్, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు బాలు, నేత వెంగళరావు తదితరులు పాల్గొన్నారు. 950 మందికి వివిధ రకాల ధ్రువపత్రాలు అందజేసినట్టు అధికారులు తెలిపారు.



మంపలో ధ్రువపత్రాలు పొంది వారితో ఎంపీపీ రమేష్ తదితరులు



గొందిపాకలులో ధ్రువపత్రం అందజేస్తున్న ఎంపీపీ అనూషదేవి, జెడ్పీటీసీ బాలయ్య



జీకేవీధిలో ధ్రువపత్రాలు అందజేస్తున్న నాయకులు



చవిటిదిబ్బలులో మాట్లాడుతున్న డీటీ సుధాకరరావు



ఎదమట్టపల్లిలో లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

తప్పుడు విమర్శలు తగవు



మాట్లాడుతున్న జెడ్పీటీసీ వెంకటలక్ష్మి

జి.మాడుగుల: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సుపరిపాలన, అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ప్రతిపక్షాలు ఓర్వలేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నాయని, ఇది తగదని వైఎస్సార్ సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు, జెడ్పీటీసీ సభ్యురాలు డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి అన్నారు. ఆమె సోమవారం విలేకరులతో మాట్లాడుతూ పేద విద్యార్థుల భవిష్యత్తును మార్చే జగనన్న అమ్మఒడి లాంటి అద్భుత పథకాలు చంద్రబాబునాయుడు హయాంలో ఏనాడైనా పెట్టారా?అని ప్రశ్నించారు. విద్యతోనే పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు వస్తాయని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బలంగా నమ్మి ఇంతటి బహుత్తర పథకాన్ని ప్రవేశ పెట్టారన్నారు. పేద విద్యార్థుల చదువులకు తల్లిదండ్రులు ఆర్థిక ఇబ్బందులు పడకూడదనే సదుద్దేశంతో అమ్మఒడి, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన, జగనన్న గోరుముద్ద, జగనన్న విద్యా కానుక తదితర పథకాలు అమలు చేయడం హర్షణీయమన్నారు. అమ్మఒడి పథకంపై టీడీపీ నేతలు చేస్తున్న విమర్శలను ఆమె తిప్పికొట్టారు. ఏజెన్సీలో శివారు ప్రాంతాల్లోని పాఠశాలల్లో కూడా నాడు–నేడు ద్వారా అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. విద్యార్థుల అభ్యున్నతి కోసం ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం అమల్లోకి తీసుకొచ్చిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. చంద్రబాబు హయాంలో ప్రజల సంక్షేమం కోసం ఒక్క పథకాన్నైనా అమలుచేశారనని ప్రశ్నించారు. ఇకపై ప్రతిపక్షాలు తప్పుడు ఆరోపణలు చేసి సహించేది లేదన్నారు.

విస్తృతంగా ఫాగింగ్



అడ్డతీగలలో ఫాగింగ్ చేస్తున్న సిబ్బంది

అడ్డతీగల: ఐటీడీఏ పీఓ ఆదేశాల మేరకు ఏజెన్సీలోని విద్యాలయాలతో పాటు నివాసిత ప్రాంతాల్లోనూ దోమల నివారణకు ఫాగింగ్‌ని విస్తృతంగా చేపట్టినట్టు ఎంపీడీవో కె.బాపన్నదొర చెప్పారు. ఇందులో భాగంగా అడ్డతీగలలోని ప్రధాన వీధుల్లో సోమవారం రాత్రి దోమల నివారణకు ఫాగింగ్ చేయించారు. పంచాయతీ కార్యదర్శుల ద్వారా పాఠశాలలు, వసతి గృహాలు, గృహాల సముదాయాల్లో ఫాగింగ్ చేయిస్తున్నారన్నారు. ఇప్పటికే అడ్డతీగల, రాయపల్లి, వీరవరం ఆశ్రమ పాఠశాలలు(వసతి గృహాలు)ల్లో ఈ పనులు చేపట్టగా సోమవారం ధాన్యంపాలెం ఆశ్రమ పాఠశాలలో ఫాగింగ్ ఇతరత్రా పనులు చేయించామన్నారు.